# రాజీయే రాజ మార్గం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు



లోక్ అదాలత్‌లో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

భువనగిరి అర్బన్, జూన్ 14: రాజీ పడటమే రాజ మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు అన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్‌లు జరిగాయి. భువనగిరి కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. లోక్ అదాలత్‌తో చిన్న తగాదాలు, సివిల్ కేసులు పరిష్కరించుకుని తమ కుటుంబ శ్రేయస్సుకు, ఆర్థిక ప్రగతికి తోడ్పాలని అన్నారు. తగాదాలు పరిష్కరించుకుని స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలన్నారు. జిల్లాలో మొత్తం ఎనిమిది లోక్ అదాలత్‌లు నిర్వహించారు. వీటిలో 2516 క్రిమినల్ కేసులు, ఏడు సివిల్ కేసులు, ఎస్‌బీఐ 94 కేసులు, ట్రాఫిక్ చలాన్ల కేసులు 6794, ప్రీ లిటిగేషన్ కేసులు, టెలిఫోన్ ఋణ బకాయిల కేసులతో మొత్తం కలిపి 9411 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యామ్‌సుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి.స్వాతి, ప్రభుత్వ న్యాయవాదులు ఏపీపీలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపవర్‌మెంట్ బోర్డు రాష్ట్ర అధ్యక్షుడిగా సత్యం

భూదాన్‌పోచంపల్లి, జూన్ 14 : సోషల్ జస్టిస్ అండ్ ఉమన్ ఎంపవర్‌మెంట్ బోర్డు రాష్ట్ర అధ్యక్షుడిగా భూదాన్‌పోచంపల్లికి చెందిన దోర్నాల సత్యం నియామకమయ్యారు. ఈ మేరకు బోర్డు డైరెక్టర్ జనరల్ ఆనంద్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి సహకరించిన డైరెక్టర్ జనరల్ ఆనంద్, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి




సమావేశంలో మాట్లాడుతున్న రవి

భువనగిరి అర్బన్, జూన్ 14: ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి అన్నారు. శనివారం జిల్లా కమిటీ సమావేశం పట్టణంలోని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలలో డే పాఠశాలలుగా మార్చడం సరైనదికాదన్నారు. పర్యవేక్షణ పోస్టులు, డిప్యూటీ ఈవో పోస్టులను ప్రస్తుతం ఉన్న సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఇంచార్జి బాధ్యతలు ఇవ్వాలని, వారిని ప్రమోషన్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 210 పాఠశాలల్లో మాత్రమే ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడానికి అనుమతి ఇచ్చారని, అందులో నర్సరీ, ఎల్‌కేజీ లేకుండా యూకేజీ నుంచి మాత్రమే ప్రారంభిస్తామని పేర్కొనడం సరికాదన్నారు. ప్రీ ప్రైమరీ తరగతులను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ నర్సరీ నుంచి ప్రారంభించాలని, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య, జిల్లా అధ్యక్షుడు ముక్కర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, ఉపాధ్యక్షుడు వెంకటచారి, ఉపాధ్యక్షురాలు మమత, కోశాధికారి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్, శ్రీదేవి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్, వివిధ మండలాల బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# శివతత్వం ఎంతో గొప్పది

## సిద్ధగురువు రమణానందమహర్షి



హోమాది కార్యక్రమాలను నిర్వహిస్తున్న సిద్ధగురువు రమణానందమహర్షి

భువనగిరికలెక్టరేట్, జూన్ 14 : శివతత్వం ఎంతో గొప్పదని అన్ని ప్రాణులు, వస్తువుల్లో అది దాగి ఉందని సిద్ధగురువు రమణానంద మహర్షి సూచించారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అనుగ్రహ బాషణం చేసి, హోమాది యజ్ఞం నిర్వహించిన అనంతరం మాట్లాడారు.

శివుడు అంతర్యామి అని చేతన, అచేతన వస్తువుల్లో సైతం నిండి ఉంటాడని అన్నారు. శివుడిని నమ్ముకుంటే ఫలితం అత్యద్భుతంగా ఉంటుందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరాపార్కు వద్ద ధర్నాకు తరలిరావాలి



ధర్నా కార్యక్రమం ప్రచార పత్రాలు విడుదల చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

ఆత్మకూరు (ఎం), జూన్ 14 : నాయీబ్రహ్మణులకు ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు శౌర్య వృత్తిదారులందరూ తరలిరావాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల భిక్షం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ధర్నా ప్రచార పత్రాలు విడుదల చేసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం శౌర్యవృత్తిదారులకు ఉచితంగా అందించిన 250 యూనిట్ల విద్యుత్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. బకాయిపడ్డా బిల్లులు చెల్లించి విద్యుత్ అధికారుల వేధింపులు ఆపాలన్నారు. శౌర్యవృత్తిదారులు రాచమల్ల సత్తయ్య, కృష్ణ, బలరాం, జగన్, నర్సింహ, రవి ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వలిగొండ, జూన్ 14: నేడు వలిగొండ పట్టణ కేంద్రంలో విద్యుత్ లైన్ల క్రమబద్ధీకరణ కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ నరసింహ శనివారం తెలిపారు. వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FOR SALE

★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

CHANGE OF NAME

I, KALAKONDA GANESH, S/o. Kalakonda Pochaiah, R/o. 2-33, Bheemanapally (V), Bhoodan Pochampally (M), Yadadri Bhuvanagiri, T.G. In My Daughter Aadhar Card Name is wrongly mentioned as KALAKONDA SUNSKRITHI. Changed My Daughter correct Name as KALAKONDA SPANDANA, D/o. Kalakonda Ganesh in Aadhar Card.

CHANGE OF NAME

I, KALAKONDA GANESH, S/o. Kalakonda Pochaiah, R/o. 2-33, Bheemanapally (V), Bhoodan Pochampally (M), Yadadri Bhuvanagiri, T.G. In My Daughter Aadhar Card Name is wrongly mentioned as KALAKONDA SMITHA SRI. Changed My Daughter correct Name as KALAKONDA PRANEETHA, D/o. Kalakonda Ganesh in Aadhar Card.

LONG TERM COACHING

★BiPC-NEET & MPC-IIT Longterm Coaching Starts Immediately, Sri Chaitanya Jr. College, Hyderabad Contact K. Ashok Reddy, AO-9441884705
NTK-000000

LAND FOR SALE

★నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ మండలం, తడకమల్ల గ్రామంలో 4.37 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. 53 Lacks per Acre. 8978645313.
NT-347211

PLOT FOR SALE

★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## రవి కుటుంబానికి రూ.5కోట్ల

# నష్టపరిహారం చెల్లించాలి

## బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరహరి



సమావేశంలో మాట్లాడుతున్న పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట, జూన్ 14 : ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో పని చేసే వ్యక్తిగత కార్యదర్శి గంధమల్ల రవి ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టి ఆయన కుటుంబానికి రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రవి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. రాత్రికి రాత్రే మృతదేహాన్ని తహసీల్దార్‌తో పంచనామా చేయించడం, గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని పోలీసుల బందోబస్తును పెట్టి భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించడం వంటి సంఘటనలు పలు అనుమానాలకు తావిస్తున్నాయన్నారు. పోలీసులు, అధికారులపై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఒత్తిడి తీసుకువచ్చిన్నట్లు సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడటమంటే అంత ఆషామాషి కాదని, దీని వెనుక ఎందో ఉందని దానిని పోలీసులు బయటకు తీసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అని భయపడకుండా పోలీసు అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతుడి కూతుళ్ల చదువు, వివాహ బాధ్యతలను ఎమ్మెల్యే తీసుకోవాలన్నారు. తక్షణమే రూ. 5 కోట్ల ఆర్థిక సాయం అందించాలన్నారు. ఈ సమావేశంలో నార్మూల్ మాజీ డైరెక్టర్ ఒగ్గు భిక్షపతి, నాయకులు సయ్యద్ బాబా, పేరబోయిన సత్యానారాయణ, కొన్యాల నర్సింహారెడ్డి, గ్యాదపాక క్రాంతి, శారాజీ రాజేశ్, దావూద్, యాకుబ్, దండెబోయిన వీరేశం, వాసం రమేశ్, లింగం, ఉపేందర్ నాయక్ పాల్గొన్నారు.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం), జూన్ 14 : కూరెళ్లలో అవనగంటి నరేశ్ శనివారం మృతి చెందాడు. మృతుని కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ నాయకులు కొప్పులహరిదీప్‌రెడ్డి అందజేసిన రూ. 10వేలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబానికి అందజేసి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎరుకల స్వామిగౌడ్, గడ్డం అశోక్, సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, కాంగ్రెస్ గ్రామశాఖ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్పించాలి : ప్రసన్న



ఆత్మకూరు(ఎం), జూన్ 14 : పాఠశాలల్లో చదువుతున్న ఆడపిల్లలను ప్రభుత్వ వసతిగృహంలో చేర్పించాలని ఎస్సీ బాలికల వసతి గృహం అధికారి ప్రసన్న కోరారు. శనివారం మండలంలోని కాల్వపల్లి, మోటకొండూర్ మండలంలోని పిట్టలగూడెం, కొండాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వసతిగృహంలో కల్పిస్తున్న సౌకర్యాలపై ముద్రించిన ప్రచార పత్రాలను అందజేశారు.

# పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ



నారాయణ స్కూల్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చౌటుప్పల్, జూన్ 14: నారాయణ విద్యాసంస్థ ఎదుట శనివారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. సంఘటన స్థలానికి పోలీసు లు చేరుకుని ధర్నా చేస్తున్న విద్యార్థి నాయ కులను అరెస్ట్ చేశారు. అనంతరం పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తు న్న ఈ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. స్కూల్‌లోనే యూనిఫాం, బుక్స్ విక్రయి స్తున్నా రని ధ్వ జమెత్తారు. సెలవు రోజుల్లో కూడా పాఠశాల నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు.ఎస్ఎఫ్ ఐ మండల అధ్యక్షులు దాసరి ప్రకాశ్, కార్య దర్శి తిగుళ్ల శ్రీనివాస్, నాయకులు ఇరిగి వరుణ్ తేజ, నూనె రాము, బక్క నందు, రాకేశ్, బన్నీ, జయంత్, సిద్ధు, ప్రశాంత్, శివ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు నోటీసు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం

తుంగతుర్తి, జూన్ 14: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీస్‌లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ ఫార్ములా కార్ రేస్‌లో కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేసే కుట్రలో భాగమే ఈ నోటీసులు అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మళ్లించాడానికి ఈ ప్రయత్నమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో గోపగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, బొంకూరి మల్లేశ్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయడంలో విఫలం

నూతనకల్, జూన్ 14: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమల్లో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి తొల్ల ప్రభాకర్‌గౌడ్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రైతుభరోసా, నిరుద్యోగ భృతి, పింఛన్ల పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారులకు ఇంటి స్థలం తదితర హామీల అమల్లో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో సైదులు, వీరమల్లు, నాగన్న, అవిలయ్య, సూరయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

పెన్‌పహాడ్, జూన్ 14 : అనాజీపురం మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు స్పాట్ అడ్మిషన్లు ఈనెల 16 నుంచి నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కోడి లింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40, 7వ తరగతిలో 10, 8వ తరగతిలో 6, ఇంటర్‌లో 30 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. పెన్‌పహాడ్, సూర్యాపేట పరిసర ప్రాంతాల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 99896 36205 నంబరులో సంప్రదించాలన్నారు.

## దూర విద్య అడ్మిషన్లు షురూ..

తిరుమలగిరి, జూన్ 14 : చదువు మధ్యలో మానేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 2025–26 విద్యాసంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని.. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోఆర్డినేటర్ దామెర శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్ కోసం ఒరిజినల్ రికార్డు షీట్,ఆధార్‌కార్డు, కులధ్రువీకరణ పత్రం, ఫొటో సమర్పించాలన్నారు. ఇంటర్‌లో చేరేవారు ఒరిజినల్ టెన్త్ మెమో, టీసీ, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఫొటోతో తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

## చిమ్మచీకట్లో పాముకుంట



పాము కుంటలో అలుముకున్న చీకటి

రాజాపేట, జూన్ 14 : పాము కుంటలో వీధి దీపాలు వెలగక అంధకారంలో మగ్గుతుంది. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారిని కోరగా నిధులు లేవని, దాంతో ఏర్పా టు చేయలేకపోతున్నామని చెబుతున్నారని గ్రామస్తులు తెలిపారు. వర్షాకాలం సమీపించడంతో వీధి దీపాలు లేక రాత్రి వేళలో పాములు తేళ్లతో ప్రజలు బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలి



ఇందిరానగర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్

మోత్కూరు, జూన్ 14: పట్టణ పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్ కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఇంట్లోని తడి పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇంటి ముందుకొస్తున్న స్వచ్ఛత చెత్త సేకరణ వాహనాలకు చేరవేయాలన్నారు. వానా కాలం సీజన్ కావడంతో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో వ్యర్థాలను నిల్వ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, శానిటేషన్ సూపర్ వైజర్ వీరస్వామి, మున్సిపల్ ఇంజనీర్ శ్రావణ్, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 18న క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంపిక

### ఎంఈవో కొత్త మహదేవరెడ్డి



ఆత్మకూరు(ఎం), జూన్ 14 : రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఈ నెల 18న మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎంపిక జరగనున్నట్లు ఎంఈవో కొత్త మహదేవరెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4వ తరగతిలో క్రీడా పాఠశాల ప్రవేశాల కోసం 1–9–2016 నుంచి 31–8–2017 తేదీల మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. ఎంపిక కోసం వచ్చే విద్యార్థులు 18న ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకోవడంతో పాటు 3వ తరగతి ప్రొగ్రెస్ కార్డు, 4వ తరగతి బోనాఫైడ్, ఆధార్ కార్డు, రెండు పాస్‌ఫొటోలను తీసుకుని రావాలని తెలిపారు.




మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్

## గంధమల్ల రవి మృతిపై న్యాయ విచారణ చేపట్టాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్

యాదగిరిగుట్ట, జూన్ 14 : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన గంధమల్ల రవి సంఘటనపై న్యాయ విచారణ చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఒక ప్రజాప్రతినిధి ఇంట్లో ఇలాంటి ఘోరం జరిగినప్పుడు అధికారులకు, మీడియాకు తెలియజేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు ఉంటుందన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదులో పలు అనుమానాలు ఉన్నాయన్నారు. బెదిరించి రాసిన్నట్లుగా ఉందన్నారు. పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నట్లుగా ఉందన్నారు. ఘటన సమయంలో సీసీ కెమెరాలో రికార్డయిన సంఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజీలు బయటపెట్టాలన్నారు. మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, మండల మాజీ అధ్యక్షుడు సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేశ్, భానుచందర్, సీనియర్ నాయకుడు మల్లేశ్‌గౌడ్, పట్టణ కార్యదర్శి కర్ణ, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, నాయకులు శ్రీశైలం, శ్యామ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఆత్మీయ ట్రస్టు సేవలు అభినందనీయం

సూర్యాపేటటౌన్, జూన్ 14 : పీడీఎస్‌యూలో పని చేసిన పూర్వ విద్యార్థి కార్యకర్తలు, నాయకులు ట్రస్టు ద్వారా ఆత్మీయతను పంచడం అభినందనీయమని ప్రజా వైద్యులు, తొలితరం పీడీఎస్‌యూ నాయకులు కొప్పుల రంగారెడ్డి అన్నారు. పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా పని చేస్తూ చిన్న వయసులో గుండెజబ్బుకు గురై మరణించిన వీరబోయిన లింగయ్య కుటుంబానికి ఆత్మీయ ట్రస్టు నుంచి శనివారం రూ. 20 వేల సహాయం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ ట్రస్టు ప్రతినిధులు చిన్ని, ధర్మార్జున్, భద్రయ్య, డేవిడ్‌కుమార్, బొడ్డు శంకర్, సైదులు, అరుణోదయ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.